# Eenadu

## లక్షకు చేరిన తెలంగాణ గ్రూప్-2 దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) తాజాగా ప్రకటించిన గ్రూప్-2 అనుబంధ నోటిఫికేషన్‌కు మంగళవారం నాటికి లక్ష వరకు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. మరో మూడు రోజులు దరఖాస్తులకు అవకాశం ఉంది. ఈ నెల 23తో దరఖాస్తుల గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అనుబంధ దరఖాస్తుకు తాజాగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారే అర్హులుగా పేర్కొన్న సంగతి తెలిసిందే. గతేడాది విడుదల చేసిన తొలి నోటిఫికేషన్‌కు సుమారు ఆరు లక్షల దాకా దరఖాస్తులు వచ్చాయి. నవంబరులో జరిగే ఈ పరీక్షకు దాదాపు ఏడు లక్షల మందిని దృష్టిలో ఉంచుకుని టీఎస్‌పీఎస్సీ ఏర్పాట్లు మొదలుపెట్టినట్లు సమాచారం.